క్లుప్తంగా

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి


వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ శివసాయి

యల్లనూరు: ప్రతి ఒక్కరూ ఇళ్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యుడు శివసాయి తెలిపారు. సోమవారం మండలంలోని మేడికుర్తిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులు పంపిణీ చేశారు. జ్వరం, దగ్గు, జలుబుకు ప్రత్యేక వైద్యం అందించారు. వైద్య సిబ్బంది నాగేశ్వరరెడ్డి, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

కులగణన సర్వేపై నేడు శిక్షణ

పుట్లూరు: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో కులగణన సర్వేపై మంగళవారంశిక్షణ ఇవ్వనున్నట్లు ఎంపీడీఓ యోగానందరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఈ శిక్షణ తరగతులకు హాజరు కావాలన్నారు.
బుక్కరాయసముద్రం: మండలంలోని సచివాలయాల్లో 21న కులగణన కార్యక్రమంపై శిక్షణ ఉంటుందని ఎంపీడీఓ తేజోత్స్న తెలిపారు. 21న ఉదయం 11 గంటలకు వెంకటాపురం, కేకే అగ్రహారం, దండువారిపల్లి, చెన్నంపల్లి, 1-2, రెడ్డిపల్లి-1-2, కొర్రపాడు 1-2, సిద్దరాంపురం, మధ్యాహ్నం 3 గంటల నుంచి బీకేఎస్ 1,2,3,4,5, సచివాలయాలు, వడియంపేట, గోవిందపల్లి, గ్రామ సచివాలయాల్లో శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

పీహెచ్‌సీ వైద్యురాలిగా మంజుల


డాక్టర్ మంజుల

గార్లదిన్నె: గార్లదిన్నె పీహెచ్‌సీ వైద్యురాలిగా డాక్టర్ మంజుల సోమవారం బాధ్యతలు స్వీక రించారు. ఇక్కడ పని చేస్తున్న డాక్టర్ షమిన్‌తాజ్ పీజీ కోర్స్ చేయడానికి హైదరాబాద్‌కు వెళ్లారు. ఆమె స్థానంలో ఉన్నతాధికారులు డాక్టర్ మంజులను నియమించినట్లు వైద్యాధికారిణి గౌతమి తెలిపారు.

మలేరియా నివారణపై అవగాహన


ఎగువపల్లిలో రక్తనమూనాలు సేకరిస్తున్న దృశ్యం

గార్లదిన్నె: ఎగువపల్లిలో మలేరియా నివారణపై అవగాహన కల్పించారు. మలేరియా నివారణ విభాగం సిబ్బంది గ్రామంలో ఇంటింటికీ వెళ్లి రక్త నమూనాలు సేకరించారు. 300 మంది నుంచి రక్త నమూనాలు సేకరించి, ల్యాబ్‌కు పంపించినట్లు తెలిపారు. సీహెచ్‌ఓ లోక్‌నాథ్, ఎంపీహెచ్ ఈఓ నాగేశ్వరయ్య, మలేరియా విభాగం సూపర్ వైజర్లు నూరుబాషా, శ్రీధర్, మూర్తి, పీహెచ్‌సీ సూపర్‌వైజర్ విశ్వనాథ్, సూర్యకళ, కృష్ణమోహన్, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఇళ్లు వేగంగా నిర్మించుకోండి


బుక్కాపురంలో ఇల్లు పరిశీలిస్తున్న దృశ్యం

యల్లనూరు: ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద మంజూరైన ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని గృహ నిర్మాణశాఖ ఏఈ సుప్రజారెడ్డి తెలిపారు. సోమవారం ఆవాస్ దివస్ కార్యక్రమంలో భాగంగా బుక్కాపురంలో ఎంపీపీ గంగాదేవి అధ్యక్షతన లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచు లక్ష్మీదేవి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

ఆస్పత్రికి గ్రిల్, బెంచీ వితరణ

పామిడి: పట్టణ కమ్యూనిటీ ఆస్పత్రికి పామిడి వాసి వనజకుమారి జ్ఞాపకార్థం బల్ల, కొట్టాలపల్లి వాసులు సావిత్రమ్మ నాగిరెడ్డి జ్ఞాపకార్థం గ్రిల్‌ను అందించారు. దాతలను వైద్యాధికారి ఎల్లప్ప అభినందించారు.

బాలికల సంరక్షణకు చర్యలు


ప్రతిజ్ఞ చేస్తున్న పీడీ శ్రీదేవి, అధికారులు

బుక్కరాయసముద్రం: ప్రభుత్వం బాలికల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతోందని స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీదేవి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కేజీబీవీలో మహిళా శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ లైన్ 1098, జిల్లా బాలల పరి రక్షణ సమితి సంయుక్తంగా అంతర్జాతీయ బాలికల హక్కుల వారోత్సవాలు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. పీడీ మాట్లాడుతూ బాలికల కోసం ఏర్పాటు చేసిన చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. డయల్ 100, 1098, ఉమెన్ హెల్ప్ లైన్ 1118ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ లింగానాయక్, 1098 చైల్డ్‌లైన్ జిల్లా కోఆర్డినేటర్ కృష్ణమాచారి, కేజీబీవీ ఇన్‌చార్జ్ అధికారి భవాని,డీసీపీయూఓఆర్‌డబ్ల్యూ వసంత, సీహెచ్‌ఎల్ స్టాఫ్ ఇర్ఫాన్, సురేష్, నాగలక్ష్మి, సుహాసిని, కేజీబీవీ సిబ్బంది, పాల్గొన్నారు.

జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం

- జోరుగా 'వై ఏపీ నీడ్స్ జగన్'
- ఇంటింటికీ వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు
- మరోసారి జగనన్నను ఆశీర్వదించాలని విజ్ఞప్తి


గుంతకల్లుటౌన్: సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ భవానీ


కల్లుమడిలో లబ్ధిదారుల పోస్టరు విడుదల చేస్తున్న నాటక అకాడమీ చైర్ పర్సన్ ప్రమీల


నార్పలలో సంక్షేమ పథకాల పట్టికను ఆవిష్కరిస్తున్న జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ

గుంతకల్లుటౌన్: పేదప్రజలకు సంక్షేమ పథకాలు యథావిధిగా అందాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందని గుంతకల్లు మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని సూచించారు. సోమవారం 14వ వార్డు కౌన్సిలర్ ఎస్.రంగమ్మ ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం బయట పార్టీ జెండాను చైర్‌పర్సన్ ఎగురవేసి వందనం చేశారు. అనంతరం సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో కూడిన డిస్‌ప్లే బోర్డును ఆమె ఆవిష్కరించారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్ వీరేష్, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ లావణ్య, మెప్మా టీపీఆర్ఓ మోహన్, జేసీఎస్ పట్టణ కన్వీనర్లు జింకల రామాంజనేయులు, ఖలీల్, 2వ వార్డు ఇన్‌చార్జ్ పీఎస్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.
గుత్తి: మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు సచివాలయంలో సోమవారం ఏపీకి జగనే ఎందుకు కావాలి? కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైస్ చైర్‌పర్సన్ బిందె వరలక్ష్మి, గుంతకల్లు మున్సిపల్ వైస్ చైర్మన్ నైరుతిరెడ్డి, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మంజునాథ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు. అనంతరం లబ్ధిదారుల వివరాలతో ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డును పరిశీలించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ పీరా, జిల్లా కార్యదర్శి గురుప్రసాద్‌యాదవ్, జిల్లా నాయకులు మధుసూదన్ రెడ్డి, రాజ్‌కుమార్‌రెడ్డి, సీవీ రంగారెడ్డి, మధు, పట్టణ సచివాలయ కన్వీనర్ రంగస్వామి, కౌన్సిలర్లు వాల్మీకి శివ, ఫరూక్, కేవీ రమణ, వరదరాజులు, నరేష్, వాల్మీకి శివ, నాయకులు గద్దల నాగేంద్ర, షఫీ, రమేష్‌రెడ్డి, జీపు రమణ, శేషు తదితరులు పాల్గొన్నారు.
గుంతకల్లు రూరల్: రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైఎస్సార్ సీపీదేనని ఎంపీపీ బీవీ మాధవి, జెడ్పీటీసీ కదిరప్ప అన్నారు. సోమవారం మండలంలోని దోసలుడుకి గ్రామ సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ నరసింహులు, కోఆప్షన్ సభ్యుడు సిపాయి బాషా, సర్పంచ్‌లు జయలక్ష్మి, మోతమ్మ, ఎంపీటీసీలు రమేష్ నాయక్, ఆంజనేయులు, హరి, పోలింగ్ బూత్ కన్వీనర్ రాము, మండల కన్వీనర్ మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.
పామిడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో రామరాజ్య పాలన సాగుతోందని ఏడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ ఎం లిఖిత అన్నారు. సోమవారం మండలంలోని వంకరాజుకాలువలో సర్పంచ్ టీ లక్ష్మీదేవమ్మ అధ్యక్షతన నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి ఆమెతో పాటు జెడ్పీటీసీ ఎల్.శోభారాణి, ఎంపీపీ భోగాతి మురళీ మోహన్‌రెడ్డి తదితరులు హాజరై మాట్లాడారు. ఏ ఒక్క మేలు చేయని చంద్రబాబు, ఆయనకు వంతు పాడుతున్న దత్తపుత్రుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌ను నమ్మేస్థితిలో ప్రజలు లేరన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ బీవీ శశికళ, పార్టీ పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్, వైస్ ఎంపీపీ కాయల మహేష్, ఎంపీటీసీ మజ్జిగ రాజశేఖర్, సర్పంచ్‌లు పెమ్మక చంద్రశేఖర్‌రెడ్డి, నారాయణస్వామి, శీనా, హరినాథ్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.
పెద్దపప్పూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అర్హులందరికీ పక్కాగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎంపీపీ వెంకటరామిరెడ్డి (రామయ్య) అన్నారు. సోమవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నరసాపురంలో నిర్వహించారు. గత ప్రభుత్వానికి నేటి వైఎస్సార్ ప్రభుత్వ పాలనకు గల తేడాలను గ్రామస్తులకు వివరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ముచ్చుకోట అమర్‌నాథరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ పెద్దిరెడ్డి, రామాంజులరెడ్డి, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.
యల్లనూరు: మండలంలోని కల్లూరు గ్రామంలో వై ఏపీ నీడ్ జగన్, ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం సోమవారం జరిగింది. సర్పంచు నాగేంద్ర ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు సూరితో కలిసి ఇంటింటా తిరిగి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సంక్షేమ లబ్ధి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ విజయ్‌శేఖర్‌నాయుడు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహసారథులు, ప్రజలు పాల్గొన్నారు.
నార్పల: జగనన్నతోనే ప్రజా సంక్షేమం సాధ్యమని జెడ్పీ వైస్‌చైర్మన్ నాగరత్నమ్మ పేర్కొన్నారు. సోమవారం మండల సచివాయం-1 పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నాగరత్నమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల సంతోషం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి, గొప్పగా అమలు చేస్తున్నారన్నారు. ఈ పథకాలు ఇలాగే కొనసాగాలంటే జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి కావాలన్నారు. కార్యక్రమంలో సర్పంచు సుప్రియ, ఎంపీపీ నాగేశ్వరావు, ఉప సర్పంచు గవ్వల శ్రీరాములు, పంచాయతీ కార్యదర్శి అశ్వర్థనాయుడు, నాయకులు చికెన్ గోపాల్, శివయ్య, మోహన్ పాల్గొన్నారు.
బుక్కరాయసముద్రం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తోనే పేదల సంక్షేమం సాధ్యమైందని ఎంపీపీ సునీత, జెడ్పీటీసీ భాస్కర్ పేర్కొన్నారు. సోమవారం సిద్దరాంపురం సచివాలయంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ సిద్దరాంపురం సచివాలయం పరిధిలోని డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా రూ. 28.61 కోట్లు మంజూరు చేశారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఆలూరి రమణారెడ్డి, సర్పంచులు కొండన్న, కల్పన, ఎంపీటీసీ కాలువ వెంకటలక్ష్మి, మండల కన్వీనర్ నరేష్, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, సచివాలయ కన్వీనర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
శింగనమల: కల్లుమడి సచివాలయంలో సోమవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో సచివాలయంలో లబ్ధిదారుల పోస్టరును విడుదల చేశారు. అనంతరం గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. సచివాలయం వద్ద ఏర్పాటైన కార్యక్రమంలో నాటక అకాడమీ చైర్ పర్సన్ ప్రమీల, సర్పంచ్ పక్కీరమ్మ , ఎంపీటీసీ నల్లప్ప, మండల కన్వీనర్ నగేష్, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు ఎస్వీ నారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు కొండయ్య, చెన్నకేశవులు, భాస్కర్‌రెడ్డి, జేసీఏ మండల కన్వీనర్ వెంకటరమణ, మధురెడ్డి, కాశీం, నరసప్ప, మల్లికార్జున, రాము, పెద్ద వెంకటేష్, ఆంజనేయులు, తులసి తదితరులు పాల్గొన్నారు.
తాడిపత్రిటౌన్: గ్రామంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తాడిపత్రి మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ ఓబుళరెడ్డి తెలిపారు. మండలంలోని ఊరిచింతల, తలారిచెరువు గ్రామాల్లో సోమవారం వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జగనన్న ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధితో పాటు చంద్రబాబు పాలనలో జరిగిన మోసాలను ఎండగట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్లె నాగేశ్వరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, హరినాథరెడ్డి, ప్రభాకర్, ఆదిశంకర్‌గౌడ్, సురేంద్రనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
యాడికి: మండలంలోని రాయలచెరువు గ్రామ సచివాలయం-1 లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని సోమవారం సాయంత్రం నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, సర్పంచు తలారీ అరుణ సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. సచివాలయ ఆవరణలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్ యాదవ్, మండల జేసీఎస్ కన్వీనర్ శివప్రసాద్, నాయకులు నాగేష్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.
తాడిపత్రి అర్బన్: సంక్షేమ పాలన జగన్‌తోనే సాధ్యమని వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు జావిద్‌ఖాద్రీ స్పష్టం చేశారు. సోమవారం హరిజనవాడ సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వమించారు. జావిద్‌ఖాద్రీ మాట్లాడుతూ"హరిజనవాడకు ఈ నాలుగేళ్లలో ప్రత్యక్షంగా రూ.8,92,45,705 పరోక్షంగా రూ.4,73,82,592 లబ్ధి చేకూరిందన్నారు. కార్యక్రమంలో నాయకులు దూల రఘు, రాజేష్, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.
పెద్దవడుగూరు: మండల పరిధిలోని చిత్రచేడు గ్రామంలోని సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ నాగేశ్వరశాస్త్రి, సచివాలయ మండల కన్వీనర్ శేఖర్, నాయకులు నాగేంద్ర, రామాంజినేయులు పాల్గొన్నారు.


మా నమ్మకం నువ్వే జగన్ కిట్లను పంపిణీ చేస్తున్న పట్టణాధ్యక్షుడు జావిద్‌ఖాద్రీ

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

గుత్తి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి, వైస్ ఎంపీపీ తిరుపాలమ్మ, సర్పంచ్ గురుమస్తాన్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొత్తపేట గ్రామంలో సోమవారం ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, నాయకులు రాముయాదవ్, వెంకట్రాముడు, సుధాకర్, సురేష్, మల్లయ్యయాదవ్, బేడల వెంకట్రాముడు, విశ్వనాథ్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్‌యాదవ్, గోపాల్‌రెడ్డి, రామరంగారెడ్డి పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

గార్లదిన్నె: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. సోమవారం కోటంక సచివాలయంలో 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సచివాలయంలో సంక్షేమ పథకాల లబ్ధి బోర్డును ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచు ఎల్లారెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు అంజలి, రామలింగారెడ్డి, నాయకులు, కార్యకర్తలు ,గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'గడప గడప'లో విశేష స్పందన


15వ వార్డులో సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుత్తి/గుత్తి రూరల్: గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని 15,16వ వార్డుల్లో సోమవారం గుంతకల్లు ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డితో పాటు గుంతకల్లు మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మంజునాథ్‌రెడ్డికి ప్రజలు , కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ వన్నూర్‌బీ, పట్టణ కన్వీనర్ పీరా, వైస్ చైర్‌పర్సన్ వరలక్ష్మి, కౌన్సిలర్ అంజల, జిల్లా కార్యదర్శులు గురుప్రసాద్‌రెడ్డి, రాజ్‌కుమార్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రామసుబ్బారెడ్డితో కలసి ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకులు భీమలింగ, సీవీ రంగారెడ్డి, బేడల వెంకటరాముడు, జీపు రమణ, పట్టణ సచివాలయ కన్వీనర్ రంగస్వామి, నాయకులు మల్లికార్జున, హరినాథ్‌రెడ్డి, అండగి వలి, మురళి ఆచారి, కౌన్సిలర్లు వరదరాజులు, వెంకట సుబ్బయ్య, కేవీ రమణ, నరేష్, వార్డు ఇన్‌చార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం 16వ వార్డులోని వెల్డింగ్ అసోసియేషన్ కార్యాలయంలో ఎమ్మెల్యే వైవీఆర్‌ను వెల్డింగ్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు ఘనంగా సత్కరించారు. వెల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షులు వెల్డింగ్ అబ్దుల్ రవూఫ్, కోశాధికారి విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మండలంలోని బసినేపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త రంగనాయకులు ఇటీవల మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులకు సోమవారం గుత్తిలో ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి రూ. లక్ష ఆర్థికసాయం చేశారు. అలాగే 15,16 వ వార్డుల్లో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నాలుగు కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ. 5 వేల చొప్పున ఆర్థిక సహాయం చేశారు.

• కార్తీక శోభ


గుంతకల్లు రూరల్: కార్తీక దీపాలను వెలిగిస్తున్న భక్తులు

సాక్షిబృందం: కార్తీకమాసంలో వచ్చిన తొలి సోమవారం సందర్భంగా శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. గుంతకల్లు, తాడిపత్రి, శింగనమల నియోజకవర్గాల్లోని అన్ని శివాలయాలకు ఉదయమే చేరుకున్న భక్తులు కార్తీక దీపాలను వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల్లో స్వామివార్లు ప్రత్యేక అలంకరణల్లో దర్శనమిచ్చారు.


తాడిపత్రి: అలంకరణలో బుగ్గరామలింగేశ్వరుడు

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న చైర్‌పర్సన్ భవానీ, గ్రంథాలయ శాఖ డీడీ శ్రీనివాసరెడ్డి

సాక్షిబృందం: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గుంతకల్లు, తాడిపత్రి, శింగనమల నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లోని గ్రంథాలయాల్లో ముగింపు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు గ్రంథాలయాల ప్రాముఖ్యతను తెలియజేశారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు అతిథులు బహుమతులను అందించారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక


విద్యార్థినిని అభినందిస్తున్న దృశ్యం

పామిడి: మండలంలోని ఎద్దులపల్లి జెడ్పీ హైస్కూల్ 9వ తరగతి విద్యార్థిని ఎస్.కావేరి రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైంది. విద్యార్థినిని సోమవారం హెచ్ఎం జగన్‌మోహన్, పీడీ రమేష్, ఉపాధ్యాయులు అభినందించారు. గుంటూరులో ఈనెల 26న జరిగే రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో కావేరి పాల్గొననుంది.

పక్కాగా కుల గణన

గుత్తి రూరల్: ప్రభుత్వ ఆదేశానుశారం గ్రామాల్లో కులగణన పక్కాగా చేపట్టాలని ఎంపీడీఓ శివాజీరెడ్డి, ఎంఈఓ రవినాయక్ ఆదేశించారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం సచివాలయ ఉద్యోగులతో వారు సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రతి సచివాలయ ఉద్యోగి తమ పరిధిలో కులగణన చేపట్టాలన్నారు. కులగణనపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ ఇచ్చిన ప్రొఫార్మాలో కులగణనకు సంబంధించి ప్రజల వివరాలను నమోదు చేయాలన్నారు.

నిత్యావసరాల పంపిణీ

యాడికి: పవర్ గ్రిడ్ కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద అందిస్తున్న న్యూట్రిషన్ కిట్లను క్షయ వ్యాధిగ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలని యాడికి పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీకాంత్‌కుమార్ అన్నారు. సోమవారం ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పవర్ గ్రిడ్ సీఎస్ఆర్ సంస్థ అందిస్తున్న కంది బ్యాళ్లు, రాగిపిండి, వేరుశనగ విత్తనాలు, వంట నూనె కిట్లను పీహెచ్‌సీలో 15 మందికి అందించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

గుత్తి: పట్టణ శివారులోని అనంతపురం రోడ్డులో దిల్కా శీనా పెట్రోల్ బంక్ వెనుక సోమవారం ఉదయం ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. సమాచారం అందుకున్న ఏఎస్ఐ ఆజాద్, కానిస్టేబుల్ చంద్ర అక్కడకు చేరుకుని పరిశీలించారు. పూర్తిగా కుళ్లిన స్థితిలో ఉన్న మృతదేహం నుంచి దుర్వాసన వెదజల్లుతోంది. నాలుగైదు రోజుల క్రితం మృతి చెంది ఉండవచ్చుననే అనుమానాలు వ్యక్తమయ్యాయి.

'స్పందన'కు పలు వినతులు

పామిడి: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో పలు వినతులు అందాయి. కార్యక్రమంలో తహసీల్దార్ ఆర్‌వీ సునీతబాయి, ఎంఈఓ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరం రేపు

పామిడి: పట్టణంలోని షాదీఖానాలో పామిడి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహిస్తున్న ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకకోవాలని ఆ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రభుత్వ సీనియర్ ఆయూష్ వైద్యాధికారి నల్లపాటి తిరుపతినాయుడు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

నేడు తరిమెలకు ఎమ్మెల్యే

శింగనమల: తరిమెల సచివాలయ పరిధిలో మంగళవారం ఉదయం 8 గంటలకు గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం ఉంటుందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నగేష్ తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి హాజరవుతారన్నారు. మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

రైతుల రుణాలు మాఫీ చేయాలి

గుత్తి రూరల్/గుంతకల్లు రూరల్: రైతులకు సంబంధించి బ్యాంకుల్లో ఉన్న రుణాలను భేషరతుగా మాఫీ చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు నిర్మల, మండల కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం గుత్తి పట్టణంలోని కార్యాలయంలో తహసీల్దార్ మహబూబ్ బాషాకు సీపీఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఆధారంగా పంటలు నష్టపోయిన ప్రతి రైతుకూ పరిహారం అందించాలన్నారు. ఉపాధి పనులను 200 రోజులు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే గుంతకల్లు తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ధర్నా నిర్వహించారు. పంట నష్టపోయిన రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఆధారంగా పరిహారం అందించాలని కోరారు.

వివాహిత ఆత్మహత్య


రమాదేవి

పెద్దపప్పూరు: స్పాండలైటీస్‌తో బాధపడుతున్న ఓ వివాహిత నొప్పి తీవ్రత భరించలేక ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు... పెద్దపప్పూరు మండలం పెద్దయక్కలూరుకు చెందిన ఆదినారాయణ, రమాదేవి (45) దంపతులకు ఓ కుమారుడు ఉన్నాడు. కొంత కాలంగా స్పాండలైటీస్‌తో ఆమె తీవ్ర ఇబ్బంది పడుతోంది. చికిత్స చేయించినా నయం కాకపోవడంతో జీవితంపై విరక్తి పెంచుకున్న ఆమె ఆదివారం రాత్రి నొప్పి తీవ్రత భరించలేక విషపూరిత ద్రావకం తాగి ఆత్మహత్య చేసుకుంది. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.